

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
గురువారం 02-10-2025 పేజీలు : 9

## రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో

# 250 ప్రసవాలు

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష
- మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు
- పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి ప్రతినిధి,(ప్రజాజ్యోతి), అక్టోబర్ -01: సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరీగాయని ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు.

మిగతా 4లో...



# పత్తి కొనుగోళ్లకు సమాయత్తం

## నవంబరు మొదటివారంలో ప్రారంభంకానున్న కొనుగోళ్లు

కరీంనగర్ : వానాకాలం సీజన్‌కు సంబంధించి పత్తి కొనుగోళ్లకు ప్రభుత్వం సమాయత్తం అవుతోంది. సీసీఐ ద్వారా జిల్లాలో ఈ సీజన్‌లో మొత్తం 11 సెంటర్లు ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నద్ధం అవుతున్నారు. నవంబరులో పత్తి పంట ఏరే సమయం కావడంతో అదే నెల మొదటి వారంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా వానాకాలం పత్తి సీజన్‌కు సంబంధించి 1,61,193 ఎకరాల్లో రైతులు పత్తిపంట సాగు చేశారు. ఎకరాకు సగటున ఎనిమిది క్వింటాళ్ల మేర దిగుబడి వస్తుందని అంచనా వేస్తుండగా, మొత్తంగా 13,33,811.2 క్వింటాళ్ల పత్తి రైతుల చేతికి వస్తుందని భావిస్తున్నారు. వ్యవసాయ రంగంలో పంట సాగు విస్తీర్ణం కోసం రైతులు అధిక ఖర్చులు భరించాల్సి వస్తోంది. భూమి దున్నింది మొదలు పత్తి పంట చేతికి వచ్చే దాకా ఎకరాకు సగటున 40వేల రూపాయల వరకు ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు కనీసం ఐదు క్వింటాళ్ల దిగుబడి వచ్చినా అన్ని ఖర్చులు పోను 20వేల రూపాయల చొప్పున మిగిలుతుందని చెబుతున్నారు. అయితే ఈయేడు అతివృష్టితోపాటు యూరియా సకాలంలో అందక దిగుబడిపై ప్రభావం చూపుతుందనే అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఎడతెరపిలేకుండా భారీవర్షాలు కురి యడంతో మొలక దశలోనే పత్తి పంటకు తీరని నష్టం వాటిల్లినట్లు చెబు తున్నారు. పంటకు సకాలంలో యూరియా సకాలంలో చల్లకపోవడం తో చెట్టు పెరుగుదలపై ప్రభావం చూపిందనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. ఈ సంవత్సరం ఎకరాకు గరిష్టంగా నాలుగు క్వింటాళ్లు కూడా దిగుబడి వచ్చే పరిస్థితిలేదని, సాగు ఖర్చులుకూడా గిట్టుబాటు కావని చెబుతున్నారు.

## పోలీస్ కమీషనరేట్ లో

# దసరా వేడుకలు



కరీంనగర్ క్రైం,అక్టోబర్ 01,ప్రజాజ్యోతి: కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో దసరా పండగ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు,

మిగతా 7లో...

# నర్సరీలోని మొక్కలను సంరక్షించాలి

## కలెక్టర్ పమేలా సత్పతి

**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** నర్సరీలో పెరుగుతున్న మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బుధవారం నగరపాలిక ఆధ్వర్యంలో ఎల్ఎండీ సమీపంలో ఏర్పాటు చేసిన నర్సరీని కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి సందర్శించారు. మొక్కలు ఎండిపోకుండా నీటిని అందిస్తూ ఇతర జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. ఎప్పటికప్పుడు నర్సరీ లో పిచ్చి మొక్కలు, గడ్డి తొలగించి శుభ్రం చేయాలన్నారు.రోడ్డు డివైడర్ల మధ్యలో మొక్కలు నాటించాలని సూచించారు. పండ్ల మొక్కలను ఉమెన్స్ కాలేజీలో.. ఇతర చోట్ల పలు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. పెరిగిన మొక్కలను వృథా చేయకుండా తప్పనిసరిగా నాటించాలని పేర్కొన్నారు. వారి వెంట మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్, ఏఈ సల్మాన్ తదితరులు ఉన్నారు. **స్థల పరిశీలన..** మున్సిపల్ వాహనాలు నిలుపుదల కోసం కోటి రూపాయలతో రేకుల షెడ్డు ఏర్పాటు చేసేందుకు హౌసింగ్ బోర్డ్ కాలనీలో స్థలం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి, కమిషనర్ ప్రఫుల్ దేశాయ్..మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ కు పలు సూచనలు చేశారు. **పనులు వేగవంతం చేయాలి** బాలసదన్ భవన నిర్మాణ పనుల్లో వేగం పెంచి సత్వరం పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి.. అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రి సమీపంలో స్మార్ట్ సిటీ ప్రాజెక్టులో భాగంగా రూ. రెండు కోట్లతో చేపట్టిన




బాలసదన్ భవన నిర్మాణ పనులను నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తో కలిసి పరిశీలించారు. సకాలంలో పనులు పూర్తిచేసి భవనం అప్పగించేలా చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట మున్సిపల్ ఈ ఈ సంజయ్ కుమార్, తదితరులు ఉన్నారు. **వాహనాలకు పూజ** విజయదశమి పండుగ పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీలో సబ్ స్టేషన్ వద్ద మున్సిపల్ రేకుల షెడ్డులో మున్సిపల్ వాహనాలకు పూజ కార్యక్రమం నిర్వహించారు. కలెక్టర్ పమేలా సత్పతి, నగరపాలక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్.. అర్చకుల సమక్షంలో వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ వేణుమాధవ్,మున్సిపల్ ఈఈ సంజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బిరుదు రాజమల్లు జయంతి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 1:** అందరి ఆత్మబంధువు, బడుగు బలహీన వర్గాల ప్రియతమ నేత పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు స్వర్గీయ బిరుదు రాజమల్లు 75 జయంతి సందర్భంగా వారిని గుర్తు చేసుకుంటూ సుల్తానాబాద్ పట్టణంలోని వారి కాంస్య విగ్రహానికి వారి కుటుంబసభ్యులతో స్థానిక నాయకులతో పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు కలిసి బిరుదు రాజమల్లు గ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో బిరుదు రాజమల్లు కుటుంబ సభ్యులు, జిల్లా గ్రంథాలయం చర్మన్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, సింగిల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, మాజీ కౌన్సిలర్లు, బిరుదు అభిమానులు, కాంగ్రెస్



నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వొడితల ప్రణవ్ ని సన్మానించిన మైనారిటీ నాయకులు

**-మసీదులు,కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్,శాదిఖానకు నిధులు మంజూరు**

**-మైనారిటీల అభివృద్ధికి కృషి చేస్తా**

**-నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్**



**జమ్మికుంట, అక్టోబర్01( ప్రజాజ్యోతి ):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మైనారిటీ సోదరులకు అన్ని విధాల అండగా ఉంటుందని హుజూరాబాద్ నియోజకవర్గంలో మసీదుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ మైనారిటీ నాయకులతో అన్నారు.బుధవారం ప్రణవ్ నివాసంలోప్రణవ్ ని శాలువతో ఘనంగా సన్మానించి,మిఠాయిలు పంచుకున్నారు. నియోజకవర్గవ్యాప్తంగా ఉన్న మసీదుల అభివృద్ధి కొరకు,కమ్యూనిటీ హాల్,కబరిస్తాన్,శాదిఖానకు నిధులు 29లక్షల రూపాయలను మంజూరు చేపించిన ప్రణవ్ కు కృతజ్ఞతలుతెలియజేశారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గస్థాయి మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

# ఇంచార్జి డీపీఆర్ఓగా లక్ష్మణ్ కుమార్

**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ -01 (ప్రజా జ్యోతి)** జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో కలెక్టర్ హరితను మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందజేశారు. జర్నలిస్టులకు అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని సూచించారు. ఐ అండ్ పీఆర్ స్పెషల్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లా ఇంచార్జి పౌర సంబంధాల అధికారిగా (కరీంనగర్ ఏడీ) లక్ష్మణ్ కుమార్ విధుల్లో చేరారు.



# కేబి నారాయణ రెడ్డి అహల్య దంపతుల జ్ఞాపకార్థం వృద్ధులకు చీరల పంపిణీ

**గంభీరావుపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి)** గంభీరావుపేట మండల కేంద్రం ముస్తాబాద్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాల్రెడ్డి మరియు అతని మిత్రబృందం ఆధ్వర్యంలో లో మా అనాధ వృద్ధాశ్రయం లో వృద్ధులకు చీరలు డ్రెస్సులు బియ్యం కిరాణా సామాగ్రి మొదలగు వాటిని అందజేశారు.

# గాంధీ జయంతి కి పూర్తయైన ఏర్పాట్లు

## కమిషనర్ మహమ్మద్ అయాజ్

**జమ్మికుంట, అక్టోబర్01 ( ప్రజాజ్యోతి ):**జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో అక్టోబర్02న ప్రతి ఏట నిర్వహించే గాంధీ జయంతి ఏర్పాట్లను బుధవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి రంగులు వేసి, ఏపుగా పెరిగిన మొక్కలను తొలగించి, గాంధీజీ విగ్రహం చుట్టూ పరిసరాలను శుభ్రం చేయడం జరిగినట్లు ఆయన తెలిపారు. గాంధీజీ విగ్రహం చుట్టూ ఫౌంటెన్ నుండి నీరు వచ్చే ప్రదేశాలను పరిశీలించి, మున్సిపల్ సిబ్బందికి పలు ఆదేశాలు చేశారు. గాంధీ జయంతి కి పట్టణ ప్రజలు హాజరు కావాలని కోరారు. ఆయన వెంట మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈ వికాస్, శానిటరీ ఇనస్పెక్టర్ మహేష్, సదానందం, సి అ భాస్కర్, ఈ ఈ శ్రీకాంత్, పిట్టర్ ప్రవీణ్ రెడ్డి, వాటర్ సప్లై,ఎలక్ట్రీషియన్స్ పలువురు పాల్గొన్నారు.



# స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం

**కొనరావుపేట: సెప్టెంబర్.1(ప్రజా జ్యోతి)** :స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు కొనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో డా:ఆకాష్ జనరల్ మెడిసన్ వైద్యులు బీపీ షుగర్ మరియు దీర్ఘ కాలిక వ్యాధులు ఉన్నవారికి అలాగే ఇతర సమస్యలు ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఎంఎల్ హెచ్పి చందు పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.



# ప్రణవ్ సమక్షంలో కాంగ్రెస్ లో భారీగా చేరికలు

## కండువా కప్పి,పార్టీలోకి ఆహ్వానించిన ప్రణవ్

**జమ్మికుంట, అక్టోబర్01 ( ప్రజాజ్యోతి ):** స్థానిక సంస్థల ఎన్నికల వేళ హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగింది.కమలాపూర్ మండల పరిధిలోని ఉప్పలపల్లి గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్,బీజేపీ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ మేరకు పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెడుతున్న పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నామని,స్థానిక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ తనదైన నాయకత్వ లక్షణాలతో పార్టీని,అభివృద్ధిలో సమన్యాయం పాటిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# నిర్ణీత వేళల్లో నిమజ్జనం

## ఎస్పై నరేష్ రెడ్డి

**చొప్పదండి, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):** ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున చొప్పదండి పట్టణం ,మండలంలో ప్రజలు దుర్గామాత నిమజ్జన కార్యక్రమాలను నిర్ణిత వేళల్లో జరుపుకోవాలని ఎస్సై నరేష్ రెడ్డి అన్నారు. నిమజ్జనాలను ఉదయం ఆరు గంటల నుండి రాత్రి 10 గంటల లోపు మాత్రమే జరుపుకోవాలని, రాత్రి 10 గంటల తర్వాత 144 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. ఎటువంటి ఊరేగింపులకు అనుమతులు లేవని ప్రకటనలో తెలియజేశారు.



## "రాంలీల" కార్యక్రమం విజయవంతం చేయండి



**చొప్పదండి, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):** విజయదశమిని పురస్కరించుకొని చొప్పదండి హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించే రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామ్ లీలా ఉత్సవ సమితి కన్వీనర్ కటకం మహేష్ కోరారు.పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానంలో రాంలీల కార్యక్రమ ఏర్పాట్లను ఎస్సై నరేష్ రెడ్డి, కమిటీ సభ్యులు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించేందుకై భారీ ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలు, వక్తల ప్రసంగాలతో ప్రత్యేక శోభను తీసుకొచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. హిందూ బంధువులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని కోరారు. విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు పడకంటి క్రిష్ణ, వ్యవస్థా ప్రముఖ్ చేపూరి సత్యనారాయణ, హిందూ ఉత్సవ సమితి కన్వీనర్ ఎన్నం మునిందర్, కో-కన్వీనర్లు మోలుమురి రమేష్, నాయకులు బత్తిని ప్రశాంత్, మంచికట్ల మల్లేశం, దూస రాము, దండే మహేష్, గుండేటి శివ శంకర్, చల్ల అనూష్, తాడూరి రామకృష్ణ, శివకృష్ణ, జిట్ట కుమార్, గుర్రం సమర్ రెడ్డి, పుదరి మధు, గంగు సంపత్, జాగిరి రాజేందర్, గుడెల్లి లక్ష్మీపతి, మేడి శ్రీనివాస్, గుర్రం ఆనంద రెడ్డి, దండే సత్యానందం, మోలుమురి అశోక్, అర్థవెల్లి శ్రీనివాస్, స్వర్గం మహేష్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య జన్మదిన వేడుకలు

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), అక్టోబర్ 1:** భారతీయ జనతా పార్టీ శాసనమండలి సభ్యులు, ఉపాధ్యాయ ఎమ్మెల్సీ మల్కా కొమరయ్య పుట్టినరోజు వేడుకలు పెద్దపల్లి బస్టాండ్ ఆవరణలో పార్టీ శ్రేణులు , అభిమానులు ఘనంగా జరుపుకున్నారు . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఆ తరువాత స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్స్ కి పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు .. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు కావేటి రాజగోపాల్ , పూరెల్ల రాజేశం, బైరెడ్డి సాగర్ , ఈర్ల శంకర్ మొగిలి,చింతపండు సచిన్,గదాసి సతీష్, మధుకర్, దామోదర్ కిరణ్, అనుమాల శ్రీనివాస్, పదాల శ్రీనివాస్ పాల్గొన్నారు



# జిల్లా గ్రంధాలయానికి రెండు కంప్యూటర్ ల వితరణ

## రీజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక పుట్టినరోజు సందర్భంగా అందజేత



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ 1:** లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 320జి రీజియన్ 8 చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక పుట్టినరోజు సందర్భంగా వారి యొక్క ఆర్థిక సహాయంతో పెద్దపల్లి జిల్లా కేంద్ర గ్రంథాలయమునకు పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే అభ్యర్థుల సౌకర్యం కోసం రెండు కంప్యూటర్స్ ను ఈ రోజు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా రీజియన్ చైర్మన్ లయన్ రేకులపల్లి శశాంక మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఉన్న గ్రంథాలయానికి అనేకమంది పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే నిరుద్యోగులు వచ్చి చదువుకుంటున్నారని వారికి ఇంటర్నెట్ ఆన్లైన్ ద్వారా కావలసిన సమాచారాన్ని సేకరించడం కొరకు రెండు కంప్యూటర్ లు బహుకరించినట్లు తెలిపారు. వీటిని నిరుద్యోగులు వినియోగించుకొని మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో డోనార్ లయన్ రేకులపల్లి శశాంక తో పాటు గ్రంథాలయ%శీ% ఇంచార్జి మహమ్మద్ గఫార్, లయన్ రేకులపల్లి సుష్మ, జోన్ చైర్మన్ లయన్ సాదుల వెంకటేశ్వర్లు, డిస్ట్రిక్ట్ మైక్రో కాబినెట్ మెంబర్ లయన్ బెల్లంకొండ జయపాల్ రెడ్డి, డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లు లయన్ కావేటి రాజగోపాల్, లయన్ వేల్పుల రమేష్, క్లబ్ సెక్రటరీ లయన్ మీసాల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు లయన్ జక్కుల సాయిలు, సీనియర్ సభ్యులు లయన్ మట్ట రాంరెడ్డి, లయన్ డివిఎస్ మూర్తి, లయన్ దుబాసి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ ,ఆర్థిక సాయం

**చొప్పదండి, అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):** ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొప్పదండి మండలంలోని పలు బాధిత కుటుంబాలను బుధవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి పరామర్శించారు. కాట్నపల్లి గ్రామానికి చెందిన ట్రైనీ ల్యాండ్ సర్వేయర్ లింగంపల్లి విశ్వతేజ ఇటీవల ప్రమాదవశాత్తు వాగులో పడి మరణించగా ఉన్న ఒక్క కొడుకు దూరమైన ఆ తల్లి తండ్రులను ఓదార్చి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఇటీవల మృతి చెందిన మాజీ వార్డు సభ్యులు గుండ లింగమ్మ కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. అనంతరం సాంబయ్యపల్లె గ్రామానికి చెందిన మండల మనోహర్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అనంతరం ఇటీవల మండల కేంద్రానికి చెందిన అంబేద్కర్ సంఘం నాయకులు కళ్లెపెల్లి అరవింద్ తండ్రి కళ్లెపెల్లి ఆనందం మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. బిసి కాలనీకి చెందిన కొంకటి సందీప్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా తల్లితండ్రులను ఓదార్చి కుటుంబాన్నిఆదుకుంటామనిహామీఇచ్చారు.



# జోడెడ్ల బండ్లపై బీజేపీ శమీ యాత్ర

## -ప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో కదిలిన కాషాయ దండు



**వేములవాడ, సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో బుధవారం భారతీయ జనతా పార్టీ నాయకులుప్రతాప రామకృష్ణ ఆధ్వర్యంలో దసరా పండుగ సందర్భంగా శమీ యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా జోడెడ్ల బండ్లపై పట్టణ పురవీధుల గుండా తిరుగుతూ పట్టణ ప్రజలను ఆకట్టుకున్నారు.గత 25 సంవత్సరాల నుండి బిజెపి నాయకులు రామకృష్ణ సాంప్రదాయ పద్ధతులలో పండుగలు నిర్వహించుకునేందుకు నిర్వచనంగా వారికి వారే సాటి. ఈ సందర్భంగా ఎడ్ల ఎండబండ్లు, బైక్, కార్ల ర్యాలీతో వేములవాడ పురవీధుల గుండా కాషాయ దళం కదం తొక్కింది అన్నట్లు శమియాత్ర కొనసాగింది. ఈ సందర్భంగా ప్రతాప మాట్లాడుతూ మాట్లాడుతూ హిందూ సంప్రదాయ పండుగలను సంప్రదాయ పద్ధతులలో సనాతన ధర్మాన్ని కాపాడుతూ పండుగలు నిర్వహించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతీ ఏటా శమీ యాత్రను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపెల్లి శ్రీధర్, కుమ్మరి శంకర్, రేగుల మల్లికార్జున్, సంటి అంజిబాబు, బండ మల్లేశం, వైభవ్, బాలరాజు, సంటి మహేష్, పట్టణ కమిటీ నాయకులు, సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నెస్లే ఇండియా"ఎంఓఎఫ్పిఐ" మధ్య అవగాహన ఒప్పందం

### ఒడిశా సహా దేశవ్యాప్తంగా గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులపై పెట్టుబడులు

**కరీంనగర్ అక్టోబర్ 01,(ప్రజాజ్యోతి):**నెస్లే ఇండియా, భారతదేశంలో తన




పెట్టుబడులను వేగవంతం చేసేందుకు ఆహార శుద్ధి పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎంఓఎఫ్పిఐ)తో ఒక అవగాహన ఒప్పందం (ఏవోయు) కుదుర్చుకుంది. ఈ ఒప్పందంపై సంతకాలు న్యూఢిల్లీలో జరిగిన వరల్డ్ ఫుడ్ ఇండియా సమ్మిట్ 2025లో జరిగాయి.నెస్లే ఇండియా ఛైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనీష్ తివారీ మాట్లాడుతూ,"ఈ ఒప్పందం రాబోయే 2%-%3 సంవత్సరాలలో ఒడిశాతో పాటు ఇప్పటికే ఉన్న తయారీ కేంద్రాల్లో గ్రీన్ ఫీల్డ్, బ్రౌన్ ఫీల్డ్ ప్రాజెక్టులపై పెట్టుబడులకు మా నిబద్ధతను స్పష్టంగా తెలియజేస్తుంది. దీని ద్వారా ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి. ఆత్మనిర్భర్ భారత్ దిశగా మా ప్రయాణాన్ని కొనసాగించడమే కాకుండా, భారత అభివృద్ధి గాథలో భాగస్వామ్యం అవ్వడమే మా లక్ష్యం" అని తెలిపారు.నెస్లే ఇండియా కార్పొరేట్ వ్యవహారాల హెడ్ శ్రీ కున్వర్ హిమ్మత్ సింగ్ మాట్లాడుతూ "భారతదేశంలో 113 సంవత్సరాలుగా నెస్లే ఇండియా వ్యవహరిస్తోంది. పాలు, కాఫీ, సుగంధ ద్రవ్యాలు, గోధుమలు, చెరకు, బియ్యం పండించే 1 లక్ష మంది రైతులతో కలిసి పనిచేస్తున్నాము. తొమ్మిది ఫ్యాక్టరీల ద్వారా అత్యుత్తమ నాణ్యతా ప్రమాణాలతో ఉత్పత్తులు తయారు చేసి, 10,000 మంది పంపిణీదారులు, 5.2 మిలియన్ల రిటైల్ అవుట్‌లెట్‌ల ద్వారా వినియోగదారులకు అందిస్తున్నాము" అని వివరించారు.సుస్థిరమైన, సమ్మిళితమైన ఆహార వ్యవస్థలను అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టిన నెస్లే ఇండియా, వినూత్న ఆవిష్కరణల ద్వారా వేగంగా, విస్తృతంగా, నాణ్యమైన ఉత్పత్తులు అందించడానికి కట్టుబడి ఉంది.అలాగే, పోషకాహార అవగాహన, విద్య, వ్యర్థాల నిర్వహణ, పారిశుధ్యం, శుద్ధి చేసిన తాగునీటి సదుపాయం, వీధి వ్యాపారులకు శిక్షణ వంటి కార్యక్రమాల ద్వారా 16 మిలియన్లకు పైగా జీవితాలను ప్రభావితం చేసింది. అదనంగా, గ్రామ దత్తత కార్యక్రమాల ద్వారా సమాజ సంక్షేమాన్ని మెరుగుపరచడంలో నెస్లే ఇండియా చురుకుగా పాల్గొంటోంది.

## కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి గా ఎంపిక

**ఎంపిడిఓ గా ఎంపికైన చిప్ప గణేష్ కు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు**

**గ్రూప్ 2 లో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ కు కలెక్టర్ అభినందనలు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 01:**
సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె గ్రూప్ 1 లో ఎంపిక అయిన, చిప్ప గణేష్, జూనియర్ అసిస్టెంట్ మర్యాదపూర్వకంగా కలిశారు. సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1 ఫలితాలలో పెద్ద పల్లి జిల్లా గోదావరిఖని కు చెందిన చిప్పగణేష్ 410 వ ర్యాంక్ రావడంతో ఎంపిడిఓ గా ఎంపిక అయ్యారు. 2020 సంవత్సరంలో సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికైన చిప్ప గణేష్ పని చేస్తూనే ఉన్నత ఉద్యోగం సాధించాలని కష్టపడి చదువుకున్నారు, 2024 లో విడుదలైన గ్రూప్ ఫోర్ పరీక్ష ఫలితాల్లో ఎంపికయ్యారు, నేడు గ్రూప్ 1 అధికారిగా ఎంపిడిఓ గా ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. కానిస్టేబుల్ నుంచి గ్రూప్ 1 అధికారి స్థాయికి ఎదిగిన చిప్ప గణేష్ ను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఇటీవల విడుదలైన గ్రూప్ 2 ఫలితాలలో ఏ.సి.టి.ఓ గా ఎంపికైన అర్ల సాగర్ ను కలెక్టర్ అభినందించారు.



## రికార్డు స్థాయిలో ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో 250 ప్రసవాలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**మంచి వైద్య సేవలు అందిస్తున్న బృందానికి ప్రత్యేక అభినందనలు**

**పెద్దపల్లి ఎం.సి.హెచ్ పని తీరు పై పత్రికా ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), అక్టోబర్ -01:**
సెప్టెంబర్ నెలలో పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎం.సి.హెచ్ ఆసుపత్రిలో రికార్డు స్థాయిలో 250 ప్రసవాలు జరిగాయని, దీనికి కృషి చేసిన అధికారులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. గతంలో ఎన్నడు సాధించని విధంగా సెప్టెంబర్ నెల జిల్లా లోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల యందు కలుపుకొని 503 ప్రసూతులు నిర్వహించినందుకు గాను జిల్లా వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ, డిసిహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సంబంధిత డాక్టర్లను, సిబ్బందిని క్షేత్రస్థాయి సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.జిల్లా ఆసుపత్రి లో గతంలో డెలివరీ లు సరాసరి 130 ఉండగా సెప్టెంబర్ నెలలో అత్యధికంగా అల్ టైం రికార్డు స్థాయిలో 250 డెలివరీ లు జరీగాయని ఈ సంవత్సరము లోనే ఏర్పాటు చేసిన నవజాత శిశు కేంద్రం ద్వారా 68 మంది నవ జాత శిశువు లకు చికిత్స అందించడం జరిగిందని అన్నారు. గతంలో సరాసరి ఒపీ నెలకీ 12,500 ఉండగా గత సంవత్సర కాలంలో క్రమంగా పెరిగి ఈ నెల 26,730 కు చేరుకుందని , దీనిలో అధికంగా జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పీడీయాట్రిక్స్, గైనాకలజీ, కంటికి సంబందించిన ఒపీ, చెవి ముక్కు గొంతు, డెంటల్ మరియు స్కిన్ ఒపీ లు రెట్టింపు కొన్ని విభాగలలో మూడు రేట్లు పెరిగాయని అన్నారు. గతంలో ఇన్ పేషెంట్ ఒక నెలకు సరాసరి 1100 ఉండగా ఈ సెప్టెంబర్ 2025 నెలలో 2300 మంది ఇన్ పేషెంట్ సర్వీస్ పొందారని, గతంలో ఆర్థోపెడిక్ సర్జరీలు సరాసరి నెలకు 9 మేజర్ 10 మైనర్ ఉండగా ఈ నెల 34 మేజర్ 27 మైనర్ శస్త్ర చికిత్సలు నిర్వహించడం జరిగింది. జనరల్ సర్జరీ గతంలో మేజర్ మరియు మైనర్ కలిపి 20 కాగా ఈ నెల 45 నిర్వహించారు. గతంలో కంటి శస్త్ర చికిత్సలు పెద్దపల్లి లో ఆపరేషన్ థియేటర్ లేనందున మన కంటి వైద్యులు పెద్దపల్లి జిల్లా పేషెంట్ లను కరీంనగర్ ఆసుపత్రి లో సర్జరీ చేసేవారు. ఈ సంఖ్య నెలకు 20 ఉండగా, నూతనంగా ఏర్పాటు చేసిన కంటి ఆపరేషన్ థియేటర్ వల్ల సెప్టెంబర్ 2025 గాను 229 కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించారు. గతంలో ఈ.ఎన్.టి, డెంటల్ సర్జరీ లు నిర్వహించే వాళ్ళు కాదని, గత నెల 15 ఈ.ఎన్.టి ప్రొసీజర్స్ మరియు 529 డెంటల్ ప్రొసీజర్స్ నిర్వహించారని, గతంలో రక్త పరీక్షలు నెలకు 15 వేలు సరాసరి చేసేవారని, నేడు ఆ సంఖ్య 31 వేలకు పెరిగిందని, గతంలో స్కానింగ్ సేవలు సరాసరి నెలకు 800 ఉండగా ఈ నెల 1960 స్కానింగ్ సేవలు చేశారు.గతంలో టిఫ్ఫా స్కానింగులు , 2 డి ఎకో సేవలు జరిగేవి కావని, నేడు సెప్టెంబర్ నెలలో 123 టిఫ్ఫా స్కానింగ్ లు, 164 2డి ఎకో లు చేయడం జరిగిందని అన్నారు . గతంలో ఫిజియోథెరపీ సేవలు నెలకు 120 కాగా గత నెల 678 మందికి ఫిజియోథెరపీ సేవలు చేయడం జరిగింది.జిల్లాలో 5148 గర్భిణీ స్త్రీలను నమోదు చేయగా, అందులో 4,581 గర్భిణీలను మూడు నెలల లోపే నమోదు చేశారు. వీరందరికీ 100 శాతం , నాలుగు గర్భిణీ పరీక్షలను ప్రభుత్వ ఆసుపత్రుల యందు నిర్వహించారు. రాష్ట్రీయ బాల స్వాస్త్ కార్యక్రమంలో 99882 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. సమగ్ర టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమములో 72,495 మందికి ఛాతి ఎక్స్ రే లు నిర్వహించారు. ఇందులో 1097 టి.బి. వ్యాధి గ్రస్తుల గుర్తించి చికిత్స అందించు చున్నారు. ఎన్. సి. డి. స్క్రీనింగ్ 416530 మందికి 95% గా స్క్రీనింగ్ నిర్వహించారు. స్వస్థ్ నారి సశక్త్ పరివార అభియాన్ కార్యక్రమములో 104 శిబిరంలో నిర్వహించి 7634 మహిళలకు స్పెషలిస్ట్ డాక్టర్ ల చే పరీక్షలు నిర్వహించడం జరిగింది. అదనముగా 27210 మంది మహిళలకు ఆయుష్మాన్ మరియు బస్తీ దవాఖాన ల ద్వారా పరీక్షలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.


## ముస్తాబాద్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు



**ముస్తాబాద్ అక్టోబర్ 1( ప్రజా జ్యోతి ):**
ముస్తాబాద్ లో సద్దుల బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై సద్దుల బతుకమ్మతో ముగిసింది. తంగేడు, గునుగ పువ్వులు మరియు తీరొక్క పూలతో బతుకమ్మను పేర్చి ప్రత్యేక అలంకరణలో అలంకరించారు. చివరి రోజు అయిన ఈ రోజు ఆడపడుచులు అందరూ చక్కగా దుస్తులు, ఆభరణాలు ధరించి బతుకమ్మ ఆడుతూ, ప్రతి ఒక్క మహిళ ఆట పాటలతో అమ్మవారిని ఆరాధిస్తూ సంతోషంగా జరుపుకున్నారు. అందరూ కలిసి ఊరిలో ఉన్న పెద్ద చెరువు దగ్గరకు ఊరేగింపుగా బయలుదేరి ఈ ఊరేగింపు కొనసగినంత సేపు జానపద పాటలతో వీధులు మారుమోగాయి. చెరువు దగ్గరకు చేరుకొని, మెల్లిగా బతుకమ్మలను పాటలు పాడుతూ జారవిడిచారు. తరువాత నిమజ్జనం చేసి మలిద, సత్తుపిండి, నువ్వులసద్ది, కొబ్బరిసద్ది ఇలా వివిధ రకాలైన సద్దులు తయారు చేసి ఒకరికి ఒకరు ప్రసాదంగా పంచుకోవడం జరిగింది. ఖాళీ తంబాలంతో పడుతూ బతుకమ్మను కీర్తిస్తూ ఇంటికి చేరారు. కొంత మంది ఆడపడుచులు అందరూ అత్తవారింటి నుంచి కన్నవారింటికి వచ్చి మరి పండగను ఘనంగా నిర్వహించారు.

## రాజన్న సేవలో మాజీ మంత్రి రాజేశం గౌడ్

**వేములవాడ, అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి):** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారంతెలంగాణ రాష్ట్ర తొలి ఆర్థిక సంఘం చైర్మన్, మాజీ మంత్రి జి రాజేశం గౌడ్ తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వారికిఆలయ అర్చకులు, సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి భక్తిపూర్వకంగా మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారికి ప్రీతికరమైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలను వీక్షించిన ఆయన, దేవస్థాన అభివృద్ధిపై ఆసక్తిని వ్యక్తం చేశారు. ఆలయ నిర్వహణ, భక్తుల సౌకర్యాలపై అధికారులు చేపడుతున్న చర్యలను అభినందించారు. మీరు వెంట ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చారి ఆలయ సిబ్బంది ఉన్నారు.



## మృతుల కుటుంబాలను పరామర్శ

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 1:**
కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మింపూర్ ఊసన్నపల్లె జాఫరా?న్పేట్ తదితర గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ బుధవారం పరామర్శించి సంతాపం వెలబుచ్చారు ఈయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## అమ్మవారికి స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కుంకుమార్చన

**ముస్తాబాద్ అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి ):** ఆవునూర్ లో నవ దుర్గా యంగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యం లో కుంకుమ అర్చన, శ్రీ చక్ర క్షీరాభిషేకం, సాయంత్రం అన్నదానం, కార్యక్రమాలు నిర్వహించారు అధ్యక్షుడు నక్కాదాసరి శ్రీకాంత్, రాజు, సురేష్,రమేష్, గణేష్, క్రాంతి, బాబు, ప్రవీణ్, విజయ్ అజయ్ గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రాచర్ల గొల్లపల్లి శ్రీ గీతా మందిరంలో కుంకుమ పూజలు

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి) :**
ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లిలో బుధవారం రోజు నాగుల ఎల్లమ్మ దేవాలయంలో మహిషాసుర మర్దిని రూపంలో, వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో, శ్రీ గీతా మందిరంలో, దేవి నవరాత్రి సందర్భంగా కుంకుమ పూజలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తోట ఆగయ్య కృష్ణారెడ్డి వర్ల కృష్ణ హరి కేశెట్టి బాలరాజు టెలికాంబోర్డు అడ్వైజర్ పిట్ల శ్రీశైలం నాగుల ఎల్లమ్మ దేవాలయంలో కొండ రమేష్ డాక్టర్ ,ఆంజనేయులు, తీగల ప్రకాష్, దేవి మాలాధారణ చేసిన భక్తులతో దేవాలయాల్లో భక్తుల సందడి నెలకొంది.



# పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

**ముస్తాబాద్ అక్టోబర్ 1 ( ప్రజా జ్యోతి ):**
కొండాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు పండుగ సందర్భంగా నూతన వస్త్రాలు పంచిన చిగురు వెంకన్న ముదిరాజ్దసరా పండుగ సందర్భంగాకొండాపూర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు దసరా పండుగ సందర్భంగా చీరలు %ఒ% డ్రెస్సులు బిజెపి బిసి మెర్చ మండల అధ్యక్షుడు చిగురు వెంకన్న తన స్వంత ఖర్చులతో చీరలు డ్రెస్సులు వితరణ చేశారు. ప్రతి సంవత్సరం పండుగ సందర్భంగా ఇవ్వడం ఊరికి సేవ చేస్తూన్న పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వడం చాలా సంతోషము గా ఉంది అని తెలిపారు.



## "మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్" పై సమావేశంలో ఎంపీడీవో సత్తయ్య.

**ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 1 (ప్రజా జ్యోతి):**
ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మండల అభివృద్ధి అధికారి కార్యాలయంలో 2025 ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల నియమావళి కోడ్ ఆఫ్ కండక్ట్ పై వివిధ రాజకీయ పార్టీల బిజెపి, కాంగ్రెస్ బిఆర్ఎస్ ,బీఎస్పీ తో మండల అభివృద్ధి అధికారి సత్తయ్య మాట్లాడుతూ ఎన్నికలు సక్రమంగా నిర్వహించడానికి సహకరించాలని ఎన్నికల నియమాలని ఎవరు అతిక్రమించగలరని నియమాల్ని వివరించారు. సమావేశానికి వివిధ పార్టీ నాయకులు హాజరయ్యారు.



# నేడు మాంసం దుకాణాలు మూసివేయాలి

**రామగుండం కార్పొరేషన్ కమిషనర్ అరుణశ్రీ**

**గోదావరిఖని , అక్టోబర్ 1(ప్రజా జ్యోతి):**
గాంధీ జయంతి పురస్కరించుకొని గురువారం మా%శీ%సం విక్రయాలు జరపకుండా దుకాణాలు మూసి ఉంచాలని రామగుండం కార్పొరేషన్ కమిషనర్ జె.అరుణ శ్రీ నోటీసులు జారీ చేశారు.ఆదేశాలు ఉల్లంఘించి మాంసం విక్రయాలు జరిపితే ఆయా దుకాణ దారుల లైసెన్స్ లు రద్దు చేస్తామని,చట్ట పరమైన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు.రోడ్లపై పశువులు తిరగకుండా యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రోడ్లపై తిరుగుతున్న పశువులను స్థానిక సంజయ్ గాంధీ నగర్ గోశాలకు తరలించామని,ఆయా గోవుల యజమానులు కార్పొరేషన్ కార్యాలయంలో రూ.4000 వేల అపరాద రుసుముతో పాటు గోశాల నిర్వాహకులకు నిర్వహణా




ఛార్జీలు రోజుకు రూ.200 చొప్పున చెల్లించి వాటిని తీసుకెళ్ల వచ్చునని విజ్ఞప్తి చేశారు.

# సబ్బండ వర్గాల ఐక్యతకు నిదర్శనం విజయదశమి

**నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు**

**కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్**

**జమ్మికుంట, అక్టోబర్01 ( ప్రజాజ్యోతి ):**
దసరా పండుగ సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందని, చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా ఈ పండుగను విజయదశమి పేరుతో దేశవ్యాప్తంగా జరుపుకుంటారని ప్రణవ్ అన్నారు. తెలంగాణ సబ్బండ వర్గాల ఐక్యతకు



నిదర్శనంగా నిలుస్తుందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి అలాయ్ బలాయ్ తీసుకోవడం..పెద్దలఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని ప్రణవ్ గుర్తు చేశారు. తెలంగాణ అప్రతిహత విజయాలతో అభివృద్ధి సాధించాలని, ప్రజలందరికీ సుఖసంతోషాలతో ఈ పండుగ జరుపుకోవాలని ప్రణవ్ ఆ దుర్గామాతను ప్రార్థించారు.

## దుర్గ మాత వద్ద ప్రత్యేక పూజలు చేసినఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు


**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి అక్టోబర్ 1:**
కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల దుర్గ మాత వద్ద ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు బుధవారం రోజున ప్రత్యేక పూజలు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ నవీన సదయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి వైస్ చైర్మన్ సబ్బనిరాజమల్లు మాజీ ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్



పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపల్లిలో వైభవంగా వాసవీమాత పుష్పాలంకారం

## భక్తిరసపూర్ణ పూజా భజనల ఘనోత్సవం



**గొల్లపల్లి, బుధవారం,అక్టోబర్ 1, ,2025 (ప్రజా జ్యోతి):** గొల్లపల్లి పట్టణంలోని కన్యాకాపరమేశ్వరి వాసవీ మాత ఆలయంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవోపేతంగాపుష్పాలంకారంమహోత్సవం నిర్వహించబడింది. సంఘం అధ్యక్షుడు అనంతుల భూమయ్య నాయకత్వంలో సనాతన ధర్మ శాస్త్రపద్ధతులకు అనుగుణంగా ఈ పూజా కార్యక్రమం ఘనంగా జరగగా, ఆలయం అంతటా ఆధ్యాత్మిక కాంతిపరచిభక్తులమనసులను పరవశింపజేసింది.వాసవీమాతకు పుష్పాలంకారం ప్రత్యేక శోభను చేకూర్చింది. వందలాది రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించబడిన అమ్మవారి విగ్రహం పుష్పవనంలా కాంతులు వెదజల్లింది. మల్లెల సువాసనలు, గులాబీల రంగుల శోభ, చామంతుల పరిమళాలు, మరెన్నో పుష్పాల సమ్మేళనం ఆలయం నిండా ఆహ్లాదాన్ని ప్రసరింపజేసింది. ప్రతి పువ్వు భక్తి భావానికి ప్రతీకగా, ప్రతి అలంకరణ వాసవీమాత శృంగారత్మక రూపానికి ప్రతిరూపంగా నిలిచింది.పూజా కార్యక్రమం వేద మంత్రోచ్చారణల మధ్య ప్రారంభమైంది. పండితులు శాస్త్రోక్తంగా దీపారాధన, అభిషేకం, నైవేద్య సమర్పణలు నిర్వహించి వాసవీమాత కృపాకటాక్షం కోసం ప్రార్థనలు చేశారు. నైవేద్యంగా పాయసం, దధ్యన్నం, ఫలముల సమర్పణ ప్రత్యేకంగా ఉండగా, భక్తులు భక్తిశ్రద్ధలతో సమూహంగా పుష్పార్చనలు చేశారు. వాసవీమాతకు ప్రత్యేక పుష్పమాలలు, పుష్పకంకణాలు, పుష్పరజతాలు సమర్పించబడ్డాయి.పుష్పాలంకార అనంతరం నిర్వహించిన భజనసమారోహం మరింత భక్తిరసాన్ని నింపింది. స్థానిక భజన బృందాలు వాసవీమాత కీర్తనలతో ఆలయ ప్రాంగణాన్ని మార్మోగించగా, భక్తులు ఒక్కస్వరంతో పాల్గొని ఆధ్యాత్మిక పరవశంలో మునిగిపోయారు. వేదపండితుల శ్లోకపఠనాలు, మహిళల మంగళగీతాలు, యువత స్వరాల మాధుర్యం కలసి ఒక భక్తిమయ వాతావరణాన్ని సృష్టించాయి.ఈ సందర్భంగా సంఘ అధ్యక్షుడు అనంతుల భూమయ్య మాట్లాడుతూ %–% వాసవీమాత ఆరాధన సమాజంలో ఐక్యత, పరస్పర సహకారం, శాంతి స్థాపనకు మార్గదర్శకమని పేర్కొన్నారు. పుష్పాలంకారాన్ని ప్రతి సంవత్సరం మరింత వైభవంగా నిర్వహించేందుకు సంఘం కృషి చేస్తుందని, ఆర్యవైశ్య సమాజంలోని ప్రతి కుటుంబం ఈ పవిత్రసేవలోభాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.మహిళలు, యువత పుష్పాల సేకరణ, మాలల తయారీ, ఆలయ అలంకరణలో విశేషంగా పాల్గొని భక్తి ఉత్సాహాన్ని ప్రదర్శించారు. గ్రామస్థులు, పల్లె ప్రతినిధులు, సంఘ సభ్యులు, దాతలు కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి, పరంపర, సామాజిక ఐక్యతకు ప్రతీకగా నిలిచింది. నైవేద్య విరివిగా పంచిపెట్టడంతో భక్తులందరూ వాసవీమాత ప్రసాదం స్వీకరించి ఆనందభరితులయ్యారు.గొల్లపల్లి పట్టణంలో వాసవీమాత పుష్పాలంకారం ఆధ్యాత్మికతకు, సంప్రదాయ సంస్కృతికి, సామాజిక సమన్వయానికి నూతన శోభ చేకూర్చి భక్తుల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచింది.

# జిల్లా ప్రజలకు కలెక్టర్ దసరా శుభాకాంక్షలు



**రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ –01( ప్రజా జ్యోతి ):** విజయదశమి (దసరా) సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్ ఎం. హరిత ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలియజేశారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే ఈ పండగ ప్రతి ఇంటా ఆనందోత్సాహాలను నింపాలని ఆకాంక్షించారు. దుర్గాదేవి కృపతో అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, సిరిసంపదలతో జీవించాలని, ఈ దసరా అందరికీ విజయాలను చేకూర్చాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# ఘనంగా బీఎస్ఎన్ఎల్ సిల్వర్ జూబిలీ వేడుకలు



**కరీంనగర్ టౌన్ అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** బి ఎస్ఎన్ఎల్ కరీంనగర్ శాఖ తన సిల్వర్ జూబ్లీ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. , డిప్యూటీ జనరల్ మేనేజర్ (ఆపరేషన్స్),పొన్నం అజయ్ ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, బీఎస్ఎన్ఎల్ గత 25 ఏళ్లుగా ప్రజలకు స్వదేశీ 4జి నెట్వర్క్ “ఆత్మనిర్భర్ భారత్” లక్ష్యానికి ఒక ముఖ్యమైన అడుగు అని తెలిపారు. కరీంనగర్ పట్టణంలోని ప్రధాన కూడళ్లలో రోడ్ షో నిర్వహించారు. ఈ ర్యాలీ ద్వారా బీఎస్ఎన్ఎల్ సేవలలో ఉన్న తక్కువ ధర, భద్రత, నమ్మకం వంటి విశేషాలను ప్రజలకు పరిచయం చేసి, భారత్ ఫైబర్ మొబైల్ సేవలు, స్వదేశీ 4%+% టెక్నాలజీ పై అవగాహన కల్పించారు .బీఎస్ఎన్ ఎల్ జాతీయ రక్తదాతల దినోత్సవం (అక్టోబర్ 1) ను పురస్కరించుకొని, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేశవ రెడ్డి (ఛైర్మన్), రాధాకృష్ణ రెడ్డి (సెక్రటరీ), డాక్టర్ ఎం. ఎల్.ఎన్. రెడ్డి (మెడికల్ ఆఫీసర్ )తో పాటు బీఎస్ఎన్ఎల్ ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో సబ్ స్టేషన్ ఉద్యోగి మృతి



**జమ్మికుంట, అక్టోబర్01 ( ప్రజాజ్యోతి ):** హుజురాబాద్ పట్టణ శివారులోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ షాక్‌తో సబ్ స్టేషన్ ఉద్యోగి మృతి చెందిన ఘటన చోటు చేసుకుంది. ఆర్టీజియన్ గ్రేడ్-2 అసిస్టెంట్ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్న బోడ శంకర్ రెడ్డి (40) ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్‌కు గురై మృతిచెందారు. హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన శంకర్ రెడ్డి బుధవారం బోర్నపల్లి సబ్‌స్టేషన్ లో విద్యుత్ స్తంభంపై మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ఏర్పడి తీవ్ర షాక్‌కు గురై మంటలు చెలరేగి అక్కడికక్కడే మృత్యువాత పడ్డాడు. మృతుడికి భార్య స్వాతి , ఇద్దరు కుమారులు రామ్ చరణ్,బబ్లూ ఉన్నారు. ఆర్టీజియన్ ఉద్యోగి అకాల మరణంతో రంగపూర్ లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనపై సంబంధిత అధికారులు విచారణ జరుపుతున్నారు..

# ఘనంగా తులసినగర్ సద్దుల బతుకమ్మ

## ఎవెళ్లి రా గౌరమ్మ ,మళ్ళీ రా గౌరమ్మ అంటూ ఉత్సహాం గా బతుకమ్మా ఆడుకున్న మహిళలు



**జగిత్యాల టౌన్,అక్టోబర్ 01,ప్రజాజ్యోతి:**
జగిత్యాల పట్టంములోని 25వ వార్డులో సద్దుల బతుకమ్మ పండుగ వేడుకలను2025 అక్టోబర్ 01 బుధవారం రోజు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రంగురంగుల పూలను కోసుకొచ్చి బతుకమ్మను పేర్చి ఇంట్లో గౌరీమాతను నెలకొల్పి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మలను ఊరేగింపుగా ఉయ్యాలలు ఊగుతూ, నృత్యాలు చేస్తూ భాజా భజంత్రీలు నడుమ కోలాటాలు, భజనలు చేస్తూ బతుకమ్మ లను బతుకమ్మ ప్రాంగణాలకు చేర్చారు. మహిళలంతా ఒక్కచోట చేరి ఉయ్యాలలు ఊగుతున్న దృశ్యాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.తెలంగాణ సంస్కృతికి, సంప్రదాయాలకు చిహ్నంగా మహిళలు కొలిచే సద్దుల బతుకమ్మ పండుగను జగిత్యాల పట్టణం తులసి నగర్ లో బుధవారం రోజున మహిళలు కన్నుల పండుగలా జరుపుకున్నారు. మహిళలు తంగేడు, గునుగ, పట్టకుచ్చు, తీరొక్క పూలతో అందంగా పేర్చిన మధ్యలో గౌరమ్మను ఉంచిన బతుకమ్మలను గ్రామంలోని ప్రధాన కూడళ్ళల్లో ఉంచి బతుకమ్మ, కోలాటాలు ఆడారు.25 వ వార్డు తులసినగర్ లోని బతుకమ్మలను నరసింహ స్వామి టెంపుల్ , ఆవరణలో వుంచి డి జే సౌండ్స్ లేకుండా సంప్రదాయం గా ఆడి పాడగా అదీ చూపరు లను ఆకట్టుకుంది. అనంతరం మహిళలు బతుకమ్మలతో సామూహికంగా తరలివెళ్ళి కుంటలో పోయిరా గౌరమ్మ.. పోయిరా.. అంటు పాడుతూ నిమజ్జనం చేశారు. అనంతరం మహిళలు సత్తిపిండిని ఒకరికి ఒకరు అందించుకొనిబతుకమ్మ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈకార్యక్రమంలో మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపూర్ లో ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు

**జగిత్యాల , అక్టోబర్01,ప్రజాజ్యోతి :**
జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం చిన్నపూర్ గ్రామంలో2025 అక్టోబర్01 బుధవారం రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు తెలంగాణ సంస్కృతికి అద్దంపట్టే బతుకమ్మ వేడుకలు చివరి రోజు సద్దుల బతుకమ్మ సందర్భంగా చిన్నపూర్ గ్రామ మహిళల ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించగా మహిళలంతా ఒక్కచోట చేరి ఆడిపాడుతూ సంబరాలు చేసుకున్నారు తీరొక్క పూలతో భక్తిశ్రద్ధలతో బతుకమ్మను పేర్చారు. మహిళలు ‘బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో’ అంటూ ఆడిపాడుతున్నారు.మహిళలంతా సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ అడుకున్నారు ఈ సందర్భంగా మహిళలు కోలలు ఆడుతూ ఆనందంగా బతుకమ్మ ను ఊరి చెరువులో నిమజ్జనము చేశారు పోయిరా బతుకమ్మ మళ్ళీ సంవస్త్రం ఇదే మాసంలో రావమ్మా అంటూ బతుకమ్మను సాగన్నపారు ఈ కార్యక్రమంలో యూట్యూబర్ ఫ్లోక్ సింగర్ మామిడి మౌనిక ,సిద్ధార్థ గ్రూప్స్ డైరెక్టర్లు రజిత రావు, ఆజిత రావు, మౌనిక రావు,రాజ్యలక్ష్మి తదితరులు పాలుగొన్నారు.



# పేద కుటుంబానికిమై వేములవాడ ట్రస్ట్ ఆపన్నహస్తం

**మృతుడి దహన సంస్కారాలకు ఆర్థిక సాయం**



**వేములవాడ, అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి):** నమై వేములవాడ ట్రస్ట్‌సభ్యులు అత్యవసర వేళ పేద కుటుంబానికిఆపన్నహస్తం అందించారు. బాలరాజుపల్లి గ్రామానికి చెందిన అక్కనపల్లి ప్రశాంత్ అనారోగ్యంతో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి తుదిశ్వాస విడిచాడు. బాధిత కుటుంబం వద్ద దహన సంస్కారాలకు కూడా డబ్బులు లేని పరిస్థితిలోట్రస్టును సంప్రదించారు. స్పందించిన ట్రస్ట్ వారు వాట్సాప్ గ్రూపులలో పోస్టు దాతలు మానవత్వంతో స్పందించి, విరాళాలు అందించాలని కోరారు. దాతల సహాయం, ట్రస్టు ద్వారా సేకరించిన మొత్తం 15 వేల రూపాయలు మృతుడి దహన సంస్కారాల కొరకు అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ తెలియజేశారు. మృతుని బంధువు నేదూరి రమేష్ మాట్లాడుతూ సమాచారం అందించిన 3 గంటలలోపే ట్రస్టు వారు స్పందించి వాట్సాప్ గ్రూపులలో పోస్టు చేసి దాతల నుండి విరాళాల రూపంలో జమ చేసి 15 వేల రూపాయలు అందించిన ట్రస్టు వారికి బాలరాజుపల్లి గ్రామం తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ట్రస్టు సభ్యులు వొద్యాల వేణు మాట్లాడుతూ గొప్ప మనస్సుతో స్పందించి సాయం అందించిన దాతలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, వొద్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, నేదూరి రమేష్, నేదూరి దేవరాజు నేదూరి రాజు, నేదూరి బాబు నేదూరి నర్సయ్య పాల్గొన్నారు.

# అమెజాన్ ఫ్రెష్ విస్తరణ, ఇప్పుడు దేశవ్యాప్తంగా 270కి పైగా పట్టణాలకు సేవలు

**కేవలం రెండేళ్లలో 4.5 రెట్లు ఎక్కువ ప్రాంతాలకు చేరిన అమెజాన్ ఫ్రెష్**



**కరీంనగర్, అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి):** అమెజాన్ ఇండియా తన గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా, దేశవ్యాప్తంగా 270కి పైగా పట్టణాలకు అమెజాన్ ఫ్రెష్ సేవలను విస్తరించినట్లు ప్రకటించింది. తాజా పండ్లు, కూరగాయలు, పప్పులు, పాల ఉత్పత్తులు, గృహావసర వస్తువులు, స్థానిక ప్రత్యేక ఉత్పత్తులు సహా 40,000లకు పైగా వస్తువులను కేవలం రెండు గంటల డెలివరీ స్లాట్లలో కస్టమర్లు పొందేలా ఈ విస్తరణను చేపట్టింది. 2023లో కేవలం 4,000 ఉత్పత్తులతో ప్రారంభమైన అమెజాన్ ఫ్రెష్, ఇప్పుడు పది రెట్లు పెరిగి 40,000కి పైగా ఉత్పత్తులను అందిస్తోంది. దేశంలోని 13,000 మందికి పైగా రైతులతో నేరుగా భాగస్వామ్యం ఏర్పరచుకొని, పొలం నుండి గుమ్మం దాకా తాజా సరుకును అందించే నెట్‌వర్క్‌ను అమెజాన్ ఏర్పాటు చేసింది. కొత్తగా చేరిన పట్టణాల్లో గోరఖ్‌పూర్, డెహ్రాడూన్, జాలంధర్, జిర్కాపూర్, కోయంబత్తూర్, నెల్లూరు, హస్సన్, వరంగల్, విజయనగరం, వెల్లోర్, తిరుపతి, జమ్షెడ్పూర్, ఆసన్సోల్ వంటి అనేక నగరాలు ఉన్నాయి. అమెజాన్ ఫ్రెష్ డైరెక్టర్ శ్రీకాంత్ శ్రీరామ్ మాట్లాడుతూ, "కేవలం రెండేళ్లలో 4.5 రెట్లు ఎక్కువ ప్రదేశాలకు చేరుకొని, ఉత్పత్తుల ఎంపికను 10 రెట్లు పెంచుకున్నాం. ఈ విస్తరణతో పండుగ సందర్భాల్లో ప్రజలకు కావలసిన వస్తువులను మరింత సులభంగా అందించగలుగుతున్నాం," అన్నారు. మోర్ రిటైల్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ వినోద్ నంబియార్ మాట్లాడుతూ, "370కి పైగా మా స్టోర్లను అమెజాన్ ఫ్రెష్ కస్టమర్లకు అందుబాటులోకి తీసుకువచ్చాము. 2024లో మా వ్యాపారం 65 శాతం పెరిగింది," అన్నారు. అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సందర్భంగా, కస్టమర్లు కేవలం ?1తో ప్రారంభమయ్యే డీల్స్, గరిష్ఠంగా ?400 వరకు క్యాష్‌బ్యాక్, అలాగే దీపావళి డెకోర్ ఎసెన్షియల్స్‌ను కొనుగోలు చేసే అవకాశాన్ని పొందవచ్చు. ప్రతి వారాంతంలో సూపర్ వాల్యూ డేస్ ద్వారా అదనపు పొదుపులు కూడా అందుబాటులో ఉన్నాయి. రెండు సంవత్సరాల్లోనే 4.5 రెట్లు విస్తరించిన అమెజాన్ ఫ్రెష్, దేశవ్యాప్తంగా గ్రోసరీ షాపింగ్‌కు కొత్త నిర్వచనంగా మారింది.

# స్ట్రాంగ్ రూం లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 01:** బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపెల్లి జిల్లాలోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి లోని జేఎన్టీయూ మంథని ఇంజనీరింగ్ కళాశాల, గోదావరిఖనిలోని ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాలలను స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు నిమిత్తం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, డి.సి.పి కరుణాకర్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో పెద్దపల్లి నియోజకవర్గం పరిధిలోని 6 మండలాలు , రామగిరి మండలంలోని జేఎన్టియు కళాశాలలో మంథని నియోజకవర్గ పరిధిలోని 4 మండలాలు, గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ మరియు పి.జి (గోదావరిఖని) కళాశాలలో పాలకుర్తి, అంతర్గం, ధర్మారం, మండలాలకు సంబంధించిన బ్యాలెట్ బాక్సులు భద్రపర్చేందుకు స్ట్రాంగ్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టర్ తెలిపారు. స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లు, కౌంటింగ్ నిర్వహణ సంసిద్ధత ను కలెక్టర్ పరిశీలించారు. మంథని, గోదావరిఖని నియోజకవర్గం సంబంధించి 7 మండలాలకు స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అక్టోబర్ 23న, పెద్దపల్లి నియోజకవర్గానికి సంబంధించి 6 మండలాలకు పోలింగ్ అక్టోబర్ 27న జరుగుతుందని అన్నారు. ఈ పర్యటనలో జడ్పీ సీఈవో నరేందర్, ఆర్డీవో లు గంగయ్య, సురేష్, తాహసిల్దారులు, ఎంపీడీవోలు, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పోలీస్ కమీషనరేట్ లో దసరా వేడుకలు



**కరీంనగర్ క్రైం, అక్టోబర్ 01, ప్రజాజ్యోతి:** కరీంనగర్ పోలీసు కమీషనరేట్ కేంద్రంలోని పోలీసు హెడ్ క్వార్టర్స్ లో దసరా పండగ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనర్ గౌష్ ఆలం పాల్గొని ఆయుధ, జమ్మి, వాహన పూజా కార్యక్రమాలు నిర్వహించారు, ఈ సందర్భంగా పోలీసు కమీషనర్ మాట్లాడుతూ కమీషనరేట్ ప్రజలకు దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. కమీషనరేట్ ప్రజలంతా, ఆయురారోగ్యాలతో ఉండాలని పోలీసు కమీషనర్ గౌష్ ఆలం ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ(ఏ.ఆర్.) భీం రావు, ఏసీపీలు విజయ్ కుమార్ రిజర్వు ఇన్స్పెక్టర్లు లు రజినీకాంత్, జానీమియా శ్రీధర్ రెడ్డి, కిరణ్ కుమార్, సిఐలు శ్రీనివాస్, రాంచందర్ రావు, సృజన్ రెడ్డి, బిల్లా కోటేశ్వర్ , సరిలాల్ లతో పాటు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నిర్విరామంగా అన్నపూర్ణ స్వచ్ఛంద సంస్థ సేవలు

**మృతుడి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజన ఏర్పాటు**



**వేములవాడ, అక్టోబర్ 1, (ప్రజాజ్యోతి):** వేములవాడ పట్టణంలో అన్నపూర్ణ స్వచ్ఛంద సంస్థ ద్వారా తోట లహరి సేవా కార్యక్రమాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయి. బుధవారం పిల్లి దుర్గయ్య అనే వ్యక్తి మరణించగా, అతడి అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు భోజన సదుపాయం కల్పించాలని వంకాయల స్రవంతిట్రస్ట్ ను సంప్రదించారు. స్పందించిన నిర్వాహకురాలు తోట లహరి అంత్యక్రియల అనంతరం వారి కుటుంబ సభ్యులకు సకాలంలో భోజనం పంపించారు. ఈ సందర్భంగా తోట లహరి మాట్లాడుతూ వేములవాడ పట్టణంలో దురదృష్ట వశాత్తు ఎవరైనా మరణిస్తే, వారికి సంబంధిత వ్యక్తులు గానీ, స్థానికులు గానీ ట్రస్ట్ నంబర్ 8919376459కు ఫోన్ చేసి విషయం వివరిస్తే, వారి కుటుంబ సభ్యులకు సకాలంలో ఉచితంగా భోజనం పంపించడం జరుగుతున్నదని ట్రస్ట్ నిర్వాహకులు తోట లహరి అన్నారు.

# అమ్మవారి ఆశీస్సులతో ప్రజలు సుభిక్షంగా ఉండాలి

**జమ్మికుంట, అక్టోబర్01 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం లోని విలసాగర్ లో ఏర్పాటు చేసిన దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బుధవారం కేడీసీసీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు పింగిలి రమేష్ దుర్గామాత ని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పింగిలి రమేష్ మాట్లాడుతూ... యువతలో ప్రతి సంవత్సరం భక్తి భావం పెంపొందడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయని తెలిపారు. శ్రీ అమ్మవారి కృపతో గ్రామ ప్రజలు అష్ట ఆయురారోగ్యాలతో పాడిపంటలతో సుభిక్షంగా ఉండాలని ఆ దుర్గమ్మ వారిని వేడుకున్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా సత్తా చాటాలి

**కాంగ్రెస్, బి ఆర్ ఎస్ లను నమ్మే పరిస్థితి లేదు.**

**ప్రజలంతా బి జె పి వైపు చూస్తున్నారు**

**బి జె పి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు**



**ఉమ్మడి కరీంనగర్ బ్యూరో, అక్టోబర్ 1 (ప్రజాజ్యోతి):** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ఆరు గ్యారెంటీలతో, 420 హామీలతో ప్రజలను మోసం చేసిన నేటి కాంగ్రెస్ ప్రభుత్వ తీరును, అధికారంలో ఉండి అడ్డగోలుగా రాష్ట్రాన్ని దోచుకున్న బి ఆర్ ఎస్ వ్యవహారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు అన్నారు. కరీంనగర్ బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అధ్యక్షతన బుధవారం రోజున పార్లమెంటు కార్యాలయంలో జరగబోయేస్థానిక సంస్థల ఎన్నికల కోసం పార్టీ ముఖ్య నేతలు, మండల అధ్యక్షులు, ప్రబారీలు, ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రామచందర్ రావు స్థానిక సంస్థల ఎన్నికల పై పార్టీ శ్రేణులకు దిశ నిర్దేశం చేశారు. దేశాన్ని 60 ఏళ్లు ఏలిన కాంగ్రెస్ పార్టీ గ్రామాల అభివృద్ధి కోసం చేసిందేమిలేదని విమర్శించారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి మోడీ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధి , ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు. నేడు గ్రామపంచాయతీలో జరుగుతున్న ప్రతి ఒక్క అభివృద్ధి కార్యక్రమాలన్నీ మోది ప్రభుత్వమే చేస్తున్నవేనన్నారు. గ్రామ పాలన వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో అస్తవ్యస్తంగా మారిందన్నారు. గ్రామాల్లో సమస్యలు రాజ్యమేలుతున్న అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాల సమయం కావస్తున్న పంచాయతీలకు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడానికి కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం భయపడుతుందన్నారు. ఎందుకంటే 6 గ్యారంటీలు, లెక్కలేని హామీలతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు స్థానిక సంస్థల ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలనే ఆలోచనలో ప్రజలందరూ ఉన్నారని తెలిపారు. గత బిఆర్ఎస్ , నేటి కాంగ్రెస్ ప్రభుత్వ పాలన తీరు ప్రజలకు అర్థమైందని , ఆ రెండు పార్టీల పై ప్రజానీకానికి విశ్వాసం లేదని, ఎవరు ఆ పార్టీలను నమ్మేస్థితిలో లేరని తెలిపారు. దేశప్రజలంతా బిజెపి నరేంద్ర మోది నాయకత్వంపై నమ్మకం , విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. తెలంగాణలో కూడా ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారన్నారు. లోగడ జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాలే ఎందుకు నిదర్శనమన్నారు. ప్రజలు బిజెపిపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటి చెప్పడానికి పార్టీ శ్రేణులంతా తగిన కృషి చేయలన్నారు. జరగబోయే జడ్పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్ ఎన్నికల సమరంలో కాషాయ జెండా రెపరెపలాడించడానికి తగిన కార్యచరణతో ముందు కొనసాగాలని తెలిపారు. అనంతరం ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడారు. ఇట్టి సమావేశంలో రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు, చీఫ్ స్పోక్స్ పర్సన్ ఎన్ వి సుభాష్, బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బుడిగే శోభ, తాజా మాజీ మేయర్ సునీల్ రావు, మాజీ జిల్లా అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంనగర్ , రాజన్న సిరిసిల్ల జిల్లా పదాధికారులు , ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## వివేకానంద యూత్అధ్యక్షుడిగా గంట్ల రమణారెడ్డి.

**రామడుగు,అక్టోబర్ 01(ప్రజా జ్యోతి).**రామడుగు మండలం దత్తోజిపల్లి గ్రామంలో బుధవారం వివేకానంద యూత్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి . యూత్ అధ్యక్షులుగా గంట్ల రమణారెడ్డి జనరల్ సెక్రటరీగా గంట్ల భాస్కర్ రెడ్డి ఉపాధ్యక్షులు గంటల నవీన్ రెడ్డి కోశాధికారిగా పొన్నం తిరుపతి ప్రచార కార్యదర్శిగా గంట్ల ప్రశాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా యూత్ అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం పాటుపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ సంఘం సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఘనంగా మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**కరీంనగర్,అక్టోబర్ 01, (ప్రజాజ్యోతి):** కరీంనగర్ జిల్లా సహా ఉమ్మడి కరీంనగర్‌లో మైత్రి గ్రూప్స్ చైర్మన్ కొత్త జయపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు వైభవంగా జరిగాయి. అభిమానులు, మిత్రమండలి సభ్యులు, ప్రజలు కలిసి వివిధ ప్రదేశాలలో కేక్ కట్ చేసి, టపాసులు పేల్చి, సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

**మైత్రి టవర్స్‌లో ఘనంగా:**
కరీంనగర్ జ్యోతినగర్‌లోని మైత్రి టవర్స్‌లో మైత్రి చానల్ ఎండీ బొల్లినేని సుజన్‌రావు, దువ్వంతుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో అభిమానులు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. జయపాల్ రెడ్డి సామాజిక సేవకు కట్టుబడి ఉన్నారని, భవిష్యత్తులో మరిన్ని పదవులు చేపట్టాలని కోరారు.

**మంగపేటలో సేవా కార్యక్రమాలు:**
గంగాధర మండలం మంగపేటలో బైరి గంగారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. వికలాంగురాలు లింగాల లచ్చవ్వకు ?5 వేల రూపాయలు, అనారోగ్యంతో ఉన్న ఆడెపు మల్లేశంలకు ?5 వేల రూపాయలు అందజేశారు.

**అగ్రహారం హనుమాన్ దేవాలయంలో పూజలు:**
రాజన్న సిరిసిల్ల జిల్లా అగ్రహారంలో హనుమాన్ దేవాలయంలో నాగారపు సత్యనారాయణ, గోపాల్ రావు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. జయపాల్ రెడ్డి దీర్ఘాయుష్షుతో ఉండాలని భక్తిపూర్వకంగా కోరుకున్నారు.

**మధురానగర్‌లో బాణాసంచా:**
గంగాధర మండలం మధురానగర్‌లో చౌరస్తా వద్ద అభిమానులు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. రమేష్, నాగారపు సత్యనారాయణ, శ్రీహరిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బతికెపల్లిలో కేక్ కటింగ్:**




జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం బతికెపల్లిలో మాజీ ఎంపీటీసీ క్యాస జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**లక్ష్మీదేవిపల్లిలో అన్నప్రసాదం:**
గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లిలో గుర్రం లావణ్య-రాజిరెడ్డి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. జయపాల్ రెడ్డి ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

**గోపాల్రావుపేటలో అన్నప్రసాదం:**
రామడుగు మండలం గోపాల్ రావుపేటలో కేక్ కట్ చేసి, జయపాల్ రెడ్డి పేరిట అన్నప్రసాదం నిర్వహించారు. ఎడవెల్లి మధుసూదన్ రెడ్డి, ముదిగంటి సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**గట్టుబుత్కూర్‌లో పండ్ల పంపిణీ:**
గట్టుబుత్కూర్‌లో కాంపల్లి రామాంజనేయులు ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. చౌరస్తాలో కేక్ కట్ చేసి, పండ్లు పంచి ఆనందం పంచుకున్నారు.మొత్తం జిల్లావ్యాప్తంగా జయపాల్ రెడ్డి అభిమానులు, మిత్రమండలి సభ్యులు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి, ఆయన దీర్ఘాయుష్షు కోసం ఆకాంక్షించారు.

# స్థానిక పోరులో కాంగ్రెస్ దే పైచేయి

## నియోజకవర్గంలోనీ అన్ని స్థానాలు గెలుస్తాం

**-నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు.-కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్**




**జమ్మికుంట, అక్టోబర్01 ( ప్రజాజ్యోతి ):** ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు,కామారెడ్డి డిక్లేరేషన్ లో చెప్పినట్టు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేశామని,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అనేక సంక్షేమ పథకాలు అందజేస్తున్నామని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ లోని 5 ఎంపీపీ,5 జడ్పీటీసీ స్థానాలు,గ్రామాల్లో ఎంపీటీసీ,సర్పంచ్,వార్డు మెంబర్ స్థానాలను గెలుచుకుంటామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ధీమా వ్యక్తం చేశారు.బుధవారం నాడు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఆ దుర్గామాత ఆశీర్వాదం వలన ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.పదేళ్ల బిఆర్ఎస్,బీజేపీ పాలనకు 20 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని,20 నెలల్లో రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇళ్లులు,200 యూనిట్ల ఉచిత కరెంట్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం,సన్నబియ్యం,రైతులకు రుణమాఫీ,9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతుల ఖాతాలో జమచేశామని ఇది ప్రజా ప్రభుత్వ పని తీరుకు నిదర్శనం అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో బీజేపీ,బిఆర్ఎస్ బీసీ డిక్లరేషన్ పట్ల ద్వంద్వ వైఖరి బయటపడుతుందని బయటికి మద్దతు ప్రకటిస్తూనే లోపయికారి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని,కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ 8 మంది ఎంపీలు ఉన్నా కూడా,రాష్ట్రపతి దగ్గర పెండింగ్లో ఉన్న బిల్లు గురించి మాట్లాడి ఎందుకు ఆమోదించడంలేదని ప్రశ్నించారు.పదేళ్ల పాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ కూడా రిజర్వేషన్ పెంచలేదని అన్నారు.ఇప్పుడు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్న కాంగ్రెస్ పార్టీకి క్రెడిట్ వస్తుందని ఇలా మాట్లాడుతున్నారని అన్నారు.స్థానిక పోరులో కాంగ్రెస్ పార్టీదే పై చేయి అని స్పష్టం చేశారు.**ఎమ్మెల్సీగా,విప్ గా,ఎమ్మెల్యేగా హుజురాబాద్ కి కౌశిక్ రెడ్డి చేసింది శూన్యం..**పార్టీ ఇంచార్జిగా తాను హుజూరాబాద్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని ఇప్పటికే పలుమార్లు చెప్పానని,దానికి అనుకూలంగా ఎస్డిఎఫ్ నిధులతో ప్రిసైడింగ్ కాపీలు ఇచ్చామని,హుజూరాబాద్,జమ్మికుంట మున్సిపాలిటీలకు చెరో 15కోట్లు మంజూరు చేపించామని,ఆ నిధుల ద్వారా పట్టణాల్లోని సీసీ రోడ్,డ్రైనేజ్ వ్యవస్థ అభివృద్ధికి శ్రీకారం చూపెడుతామని అన్నారు.ఉప ఎన్నికల తర్వాత నియోజకవర్గానికి కౌశిక్ రెడ్డి చేసింది,తీసుకొచ్చింది సున్నా అని,ఏం నిధులు తీసుకొచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు.పదేళ్లలో ఒక్క డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇయ్యందనుకు,రేషన్ కార్డు ఇయ్యనందుకు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలా అని ప్రశ్నించారు.**ప్రజా పాలనలో ప్రజా ఆశీర్వాదం కాంగ్రెస్ నాయకులపై ఉంటుంది.**కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజా అభివృద్ధి దిశగా,ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రతి ఇంటికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నామని,వాటి అమలులే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు రక్ష అని ప్రణవ్ అన్నారు.రానున్న మూడు సంవత్సరాల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి,ప్రజా పాలనను మరింత ముందుకు తీసుకెళ్తామని అన్నారు..

# మహనీయుల ఆశయాలకు వారసుడు... దేవి లక్ష్మీనరసింహుడు

**తెలంగాణ కోసం పోలీస్ ఉద్యోగాన్నే త్యజించాడు..**

**నేటి యువ తరం కోరుకుంటుంది ఇలాంటి నిఖార్సయిన నాయకులనే....**

**గర్వంగా జై కొడుతున్న కన్నాల గడ్డ....**

**జెడ్పీటీసీ బరిలోకి వస్తాడా...! సర్వత్రా మొదలైన ఆసక్తికరమైన చర్చ....**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి) అక్టోబర్ 1:** 'మహనీయుల అడుగుజాడల్లో నడుద్దాం... వారి జీవితాలను స్ఫూర్తిగా తీసుకుందాం..' అంటూ ఎక్కడ సభలు జరిగినా రాజకీయ నాయకులు మొదట చెప్పేది ఇదేమాట. కానీ, ఈ ఊతపదంను ఎవరైనా పాటించారా..? అని ప్రశ్నిస్తే... చరిత్రను తిరగరాయల్సి ఉంటుంది. ఎందుకంటే నేటి రాజకీయాలను ఎంత లోతుగా అన్వేషించినా కనిపించరు. ఆనాటి మహనీయులు మినహాయిస్తే... నేటితరంలో ఇలాంటి వారు చాలా అరుదు అనే చెప్పాలి. కానీ, ఆ కోవలో మాత్రం ఒక మహనీయుడు ఉన్నాడని కన్నాల గడ్డ గర్వంగా చెబుతోంది. ఎక్కడో కాదు., పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామ ముద్దు బిడ్డ అని జై కొడుతోంది. ఇలాంటి నిఖార్సయిన, ఆదర్శ భావాలు కలిగిన గొప్ప సైనికుడిని కన్నందుకు కన్నాల గ్రామం మీసం మెలేసి చెబుతోంది. అతడు ఎవరో కాదు... కన్నాలకు మాత్రమే తెలిసిన వ్యక్తి కాదు... పెద్దపల్లి జిల్లా రామగుండం, మంథని నియోజక వర్గాలకు పరిచయం అవసరం లేని సుపరిచిత వ్యక్తి. ఆ నాలుగో సింహమే దేవి లక్ష్మీనర్సయ్య. ఒకప్పుడు నెత్తిపై టోపీ, చేతిలో లాఠీ తో గాంభీర్యంగా శత్రువుల గుండెల్లో దడ పుట్టించిన పోలీస్... నేడు సాదాసీదా జీవితం గడుపుతూ మహనీయుల చరిత్రకు సంబంధించిన గ్రంథంలో చివరి పేజీలో స్థానం సంపాదించాడు.



**జీవితాన్ని చదివి... లాఠీ చేతబట్టి..**దేవి లక్ష్మీనర్సయ్య పుట్టింది పాలకుర్తిలో అయినా పెరిగింది మాత్రం కన్నాల గ్రామంలోనే బసంత నగర్ సర్కారు బడిలో పదో తరగతి చదివి పెద్దపల్లి, కరీంనగర్లో ఉన్నత విద్య పూర్తి చేశాడు. విద్యార్థి దశలోనే జీవితాలను చదివిన దేవి లక్ష్మీనర్సయ్య (అందరు ముద్దుగా పిలిచే పేరు డీఎల్ఎన్) సమాజంలో అన్యాయంను ఎదురించాలన్న పట్టుదల, కసితో 1991 లో తనకు ఇష్టమైన పోలీస్ ఉద్యోగం సంపాదించాడు. అప్పటి నుంచి పోలీస్ కానిస్టేబుల్ గా తాను ఎక్కడ డ్యూటీ చేసినా మొదట చట్టంకు గౌరవించి న్యాయంను గెలిపించేందుకే డ్యూటీ చేసేవాడు. అలా పై అధికారుల నుంచి ఎన్నోసార్లు ఆక్షేపణలు, మందలింపులు కూడా చవిచూశాడు. ఐనా వృత్తి ధర్మంను ఏనాడూ తప్పలేదు. పై అధికారులను కాదని కూడా తన విధులు నిర్వర్తించేవాడు. ధర్మం, న్యాయం కోసమే పని చేసేవాడు. అతనిలోని ధైర్యం, నిజాయితీ చూసి చాలా మంది ఉన్నతాధికారులు గర్వపడ్డారు.

**అలా సాఫీగా సాగుతున్న జీవితంలో....**ఇక భార్య, పిల్లలతో కొత్త జీవితం ప్రారంభించిన దేవి లక్ష్మీనర్సయ్య తను అనుకున్న లక్ష్యంను చేరుకున్నాడు. పోలీస్ ఉద్యోగం, చక్కటి జీవితం సాఫీగా సాగుతుంది. ఇక అప్పట్లోనే తెలంగాణ స్వరాష్ట్రం ఉద్యమం మొదలైంది. రానురానూ ఉప్పెనలా ఎగిసిపడుతోంది. అప్పుడు ఉద్యమకారులపై పోలీస్ లాఠీలు విరిగాయి. అలా పై అధికారుల ఆదేశాలతో తెలంగాణ కోసం తెగిస్తున్న ఉద్యమకారులపై లక్ష్మీనర్సయ్య కూడా కొన్ని సందర్భాల్లో లాఠీలు ఝుళిపించే పరిస్థితి వచ్చింది. కానీ, ఆత్మవంచన చేసుకోలేకపోయాడు. న్యాయం కోసం రాష్ట్రం కావాలని ఉద్యమిస్తున్న వారిపై లాఠీలు ఎత్తలేకపోయాడు. అలాంటి ఉద్యోగం వద్దనుకొని తననే నమ్ముకున్న కుటుంబ సభ్యులను కూడా ఆలోచించకుండా ఎంతో ఇష్టమైన పోలీస్ ఉద్యోగానికి రాజీనామా చేశాడు. అలా మరో జీవితంలోకి అడుగు పెట్టాడు. తనకు ఇష్టమైన సమాజ సేవ చేస్తూనే ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చాడు. 2014 సంవత్సరంలో తన భార్య స్రవంతిని కన్నాల నుంచే ఎంపీటీసీగా బరిలోకి నిలిపిస్తే గ్రామస్థులు పట్టం కట్టారు. పోలీస్ నుంచి ప్రజాప్రతినిధి కుటుంబంగా మారిపోయారు. ఇక ప్రజలకు ఎవరికి ఏలాంటి కష్టం వచ్చినా పై అధికారులు ఉంటారన్న దిగులు లేదు. తానే స్వయంగా అధికారుల వద్దకు వెళ్లి ఆ సమస్యలను పరిష్కరించే అవకాశం దక్కించుకున్నాడు. నిఖార్సయిన రాజకీయ వేత్తల జాబితాలో తన పేరును కూడా చేర్చుకున్నాడు. మచ్చ లేని నాయకుడిగా కన్నాల గడ్డకు అంగరక్షకుడిగా నిలబడ్డాడు.

**మళ్లీ రాజకీయాల్లోకి వస్తాడా..**ఆ తర్వాత సాదాసీదా జీవితం గడుపుతున్న దేవి లక్ష్మీనర్సయ్య ఇప్పుడు మళ్లీ రాజకీయాల్లోకి వస్తాడా అని అప్పుడే కన్నాలలో సర్వత్రా ఆసక్తి మొదలైంది. స్థానిక సంస్థల ఎన్నికలకు రంగం సిద్ధం కావడంతో కన్నాల ప్రజలే కాదు నియోజక వర్గ ప్రజలు సైతం దేవి లక్ష్మీనర్సయ్యను కలవడం ప్రారంభించారు. అన్నా... నీవు మళ్లీ రాజకీయాల్లోకి రావాలి.. నీలాంటి వాళ్లు రాజకీయాల్లో ఉండాలి.. అంటూ ఒకతీరుగా తన అభిమానులు ఒత్తిళ్లు చేయడం మొదలు పెట్టారు. ఇదే విషయమై లక్ష్మీనర్సయ్యను పలకరిస్తే... ప్రజలు కోరుకుంటే అవకాశం కలిసివస్తే జడ్పీటీసీ బరిలో ఉంటానని తన మనసులోని మాటను చెప్పుకొచ్చారు.

# నెల్లికుదురు జడ్పీటీసీ బరిలో నేనుంటా

**తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ స్టేట్ కో- ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్..**

**నెల్లికుదురు,అక్టోబర్ 1, ప్రజా జ్యోతి:**

నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ నుండి జెడ్పిటిసి అభ్యర్థిగా తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్,మాజీ ఎంపిటిసి గుట్టయ్య గౌడ్ బరిలో నిలుస్తానని స్పష్టం చేశారు. ఆయన మండల కేంద్రంలో బుధవారం మాట్లాడుతూ,నెల్లికుదురు మండలను బి సి,సామాజిక వర్గానికి ఎన్నికల రిజర్వేషన్ ఎన్నికల అధికారులు కేటాయించి నందున రాబోయే ఎన్నికల్లో మండల జడ్పీటీసీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరుపున ముఖ్య మంత్రి సలహా దారుడు వేం నరేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు జిన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ పార్లమెంట్ సభ్యులుపోరిక బలరాం నాయక్ ఆశీస్సులు, నెల్లికుదురు మండల ప్రజలుకాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు, యువకులు, విద్యార్థులు,మేధావులు, కార్మికులు,కర్షకుల సహకారంతో ఎన్నికల బరిలో నిలిచేందుకు అవకాశం కల్పించా లన్నారు. గతంలోనై నాల పార్వతమ్మ గూడెం యంపి టి సి గా ఉండి ప్రజా సమస్యల మీద మండల సభ లో కాంగ్రెస్ పార్టీ పక్షాన పోరాటం చేయడం జరిగిందన్నారు.ఆనాడు ఉన్న ప్రభుత్వం అనేక సందర్భంలో ఆర్థికంగా సామాజికంగా ఇబ్బందు లకు,అక్రమ కేసుల్లో గురి చేయడం జరిగిందన్నారు.తన పై మోపిన కేసులు ఎదుర్కొని పార్టీ ఇచ్చిన బాధ్యతలను నిర్వర్తించడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.కిసాన్ కాంగ్రెస్ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ గా ఉంటూ సూర్యాపేట, జనగాం ,జిల్లాల ఎన్నికల ఇంచార్జ్ లుగా ఉండి ఆ జిల్లాల లోని కిసాన్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం పని చేయడం జరిగింద న్నారు.అంతే కాకుండా భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేయడం జరిగిందన్నారు.కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ప్రజా సమస్యల మీద నిర్వహించినటువంటి ధర్నాలను, ఆందోళనలను ముందుండి పాల్గొనడం జరిగిందన్నారు.మొదటి నుండి ప్రజల తరుపున పోరాటం చేస్తున్నటువంటి నాకు... కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ రాబోయే ఎన్నికల్లో జడ్పీటీసీ అభ్యర్థిగా అవకాశం కల్పించి ఎన్నో ఏళ్లుగా... ప్రజా సమస్యల పై పోరాటం చేస్తునటువంటి నాకు. ప్రజలకు సేవ చేసే అదృష్టం కల్పించాలని,పార్టీ కోస అహర్నిశలు కష్టపడిన వారికి గుర్తింపు ఇస్తుందని, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, నియోజకవర్గ పెద్దల ఆశీస్సులు ఎల్లవేళలా తనపై ఉండి తన గెలుపు కొరకు సహాయ సహకారాలు అందిస్తూ నా అభ్యర్థిత్వాన్ని మన్నించి బిసి రిజర్వేషన్ అయిన జడ్పీటీసీ టికెట్ తనకే కేటాయిస్తారని ఈ సందర్భంగా వెల్లడించారు.

# విధులపై ఈవో రమాదేవి చిత్తశుద్ధి

**౨ రాజన్న భక్తులకు త్వరితగతిన దర్శనం అయ్యేలా కృషి**



**వేములవాడ, సెప్టెంబర్ 1, (ప్రజాజ్యోతి):**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిఆలయఈవోరమాదేవివిధులపై చిత్తశుద్ధి చాటుకున్నారు.బతుకమ్మ, దసరా సెలవు రావడంతో వివిధ ప్రాంతాల నుండి రాజన్న దర్శనానికి బుధవారం వేలాది సంఖ్యలో భక్తులుతరలివచ్చారు. దీంతో గర్భాలయంలో భక్తులు కిక్కిరిసిపోవడంతో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు తలెత్తగా, ఈవో రమాదేవి క్యూలైన్ల వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయిలో విధులు చేపట్టారు. గంటల తరబడి వేచివున్న భక్తుల ఇబ్బందులు చూసి, త్వరితగతిన దర్శనం అయ్యేలా చర్యలు చేపట్టింది.భక్తుల సౌకర్యార్థం సలహాలు, సూచనలు చేశారు.ఆలయ సిబ్బందితో పాటు ఎస్పీఎఫ్ సిబ్బందికి దర్శనం అనంతరం బయటకు వెళ్ళే దారి నుండి ఎవరు లోపలికి వెళ్లకుండా చూడాలని ఆదేశించింది.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను కలిసిన నూతనంగా గ్రూప్ 1 ఉద్యోగి

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), అక్టోబర్ 01:** సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను ఇటీవలె నియమితులైన గ్రూప్ 1 ఉద్యోగి అగుమామిడి అఖిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.సెప్టెంబర్ 25న విడుదలైన గ్రూప్ 1ఫలితాలలో రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామానికి చెందిన అగుమామిడి అఖిల్ రెడ్డి 475.5 మార్కులు, 176 వ ర్యాంక్ రావడంతో పెద్దపల్లి అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా గా ఎంపిక అయ్యారు. సెప్టెంబర్ 27న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అపాయింట్మెంట్ ఆర్డర్స్ తీసుకున్న తర్వాత బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్ లో కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిసి, అసిస్టెంట్ ఆడిట్ అధికారిగా బాధ్యతలు స్వీకరించారు.



# రాజకీయ పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికలకు సహకరించాలి

**- ములుగు జిల్లా కలెక్టర్ దివాకర**

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు తమవంతు సహకారం అందించాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర కోరారు.బుధవారం జిల్లా కలెక్టర్ దివాకర తన ఛాంబర్ లో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ అంశాలపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల తో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..రాష్ట్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చా తప్పక పాటిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లాలో ఎంపీటిసి,జడ్పీటిసి స్థానాలతో పాటు,గ్రామ పంచాయతీ ఎన్నికలను రెండు విడతలలో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ వెలువడినందున రాజకీయ పార్టీలకు సంబంధించిన వాల్ రైటింగ్,ఫ్లెక్సీలు, హోర్డింగులు,ఫోటోలను ప్రభుత్వ కార్యాలయాల్లో 24 గంటల వ్యవధిలో,బస్టాండ్, రైల్వే స్టేషన్,పెట్రోల్ బంక్ తదితర ప్రదేశాలలో 48 గంటల వ్యవధిలో, అనుమతి లేని ప్రైవేట్ స్థలాలలో 72 గంటల వ్యవధిలో పూర్తి స్థాయిలో తొల గించాల న్నారు.అక్టోబర్ 9న నోటిఫికేషన్ వస్తుందని, ఎంపీటిసి, జడ్పీటిసి ఫేజ్ ఎన్నికలకు సంబంధించి అక్టోబర్ 9వ తేదీ నుండి 11 వ తేదీ వరకు ఉదయం 10. 30 గంటలనుండి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల స్వీకరించడం జరుగుతుందని,అక్టోబర్ 23న మొదటి విడత పోలింగ్ జరుగుతుందని తెలిపారు.